# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 1 ఆగస్టు 2024 పేజీలు 8


బౌరంపేట్‌లో ప్రభుత్వ భూముల పరిశీలనలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



దారికి అడ్డంగా కందకం తవ్వించిన అధికారులు..



# నిద్రపోతున్నారా..? పనిచేస్తున్నారా..?

## సర్కార్ స్థలంలో కబ్జాలపై అడిషనల్ కలెక్టర్ ఆగ్రహం..

- దుండిగల్ మండలం బౌరంపేట్‌లో ప్రభుత్వ భూములు సందర్శించిన జేసి..
- ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, తహశీల్దార్ మతీన్, సర్వేయర్ రూపతో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలన..
- తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని జేసి విజయేందర్ రెడ్డి ఆదేశం..
- బౌరంపేట్ సర్వే నం. 472, 166లో అక్రమ నిర్మాణాలు, ఫెన్సింగ్ లను కూల్చిన అధికారులు..
- అక్రమ కట్టడాలకు సిద్ధంగా ఉంచిన ఇసుక, ఇటుకలు కూడా తొలగించాలని సూచన..

-2లో



అదనపు కలెక్టర్‌తో ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్, తహశీల్దార్ మతీన్, సర్వేయర్ రూప..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 31:** సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు, ఫెన్సింగ్‌లు ఏంటని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేటలోని సర్వే నెంబర్ 472 దిల్ సంస్థకు చెందిన స్థలాన్ని..! సర్వే నెం 166 ప్రభుత్వ భూములను జేసి బుధవారం అధికారులతో కలిసి సందర్శించారు..

## లక్ష్యాలకు అనుగుణంగా.. రుణాలు అందజేయాలి..

### అర్హులైన లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించాలన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశం...
- లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలని సూచన..
- చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించు కోవడానికి బ్యాంకర్లు అవగాహన కల్పించాలి.."
- రెండవ రైతు రుణమాఫీ పూర్తయినందున పంట రుణాల పునరుద్ధరణ వేగవంతం చేయాలి..

-3 లో




## ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మళ్లీ నిరాశ..

# రిమాండ్ పొడిగింపు!



- నిన్నటితో ముగిసిన కవిత జ్యుడీషియల్ రిమాండ్
- వర్చువల్‌గా కోర్టులో ప్రవేశపెట్టిన ఈడీ అధికారులు
- ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం
- కవిత రిమాండ్‌ను మరో 14 రోజులు పొడిగించిన కోర్టు

-3 లో

# నిద్రపోతున్నారా..? పనిచేస్తున్నారా..?



అదనపు కలెక్టర్ ఆదేశాలతో సర్వే నెం.166లో గేటు ఫెన్సింగ్ కూల్చివేత..



ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించకుండా తవ్విన కందకం..

**పెన్ పవర్ ప్రతినిధితో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలోని ప్రభుత్వ భూముల పరిశీలన ఇకపై నిరంతరంగా ఉంటుందని అన్నారు..కుత్బుల్లాపూర్ పేట్ బషీరాబాద్ సర్వే నెం.25/1 ప్రభుత్వ భూములను గత వారం సందర్శించామని..! బుధవారం దుండిగల్ మండలం బౌరంపేట్ భూముల సందర్శన.. త్వరలో బహదూర్‌పల్లి సర్వే నెం.227 లో 353.35 ఎకరాల ప్రభుత్వ భూములు, పరిశీలించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు..**

## అదనపు కలెక్టర్ ఆదేశాలతో కూల్చివేతలు..

దుండిగల్ గండిమైసమ్మ మండలం బౌరంపేట్ సర్వే నెం.472, 166లో సర్కారు భూములు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి.. అక్రమ నిర్మాణాలు, ఫెన్సింగ్‌లు ఉన్నట్లు గుర్తించారు.. తక్షణమే నిర్మాణాలను తొలగించాలని అధికారులను ఆదేశించడంతో..! రెవెన్యూ అధికారులు బుధవారం కూల్చివేతలు చేపట్టారు.. సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో అక్రమ ఫెన్సింగ్‌ను, సర్వే నెం.472 దిల్ సంస్థకు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి కందకాలు తవ్వినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు..

- మొదటి పేజి తరువాయి
166లో ప్రభుత్వ భూమికి అక్రమంగా ఏర్పాటు చేసిన ఫెన్సింగ్.. 472లో మరికొన్ని అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించిన జాయింట్ కలెక్టర్.. తక్షణమే కూల్చివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.. ఇంత జరుగుతున్నా ఏం చేస్తున్నారని సీరియస్ అయ్యారు.. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపడుతుంటే మీరేం చేస్తున్నారని తహశీల్దార్ మతీన్‌ను అడిషనల్ కలెక్టర్ ప్రశ్నించారు..



సర్వే నెం.472 దిల్ సంస్థ భూమిలో అదనపు కలెక్టర్, తహశీల్దార్, సర్వేయర్..

సర్వే నెం.472 దిల్ సంస్థ స్థలంలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న ఇసుక, ఇటుకలు పరిశీలన..





బర్ల కొట్టాన్ని కూల్చివేసిన రెవెన్యూ అధికారులు..

# ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు మళ్లీ నిరాశ.. రిమాండ్ పొడిగింపు!

హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటూ ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదురైంది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోమారు పొడిగించింది. ఈ కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత మార్చి 16న అరెస్టయ్యారు. అప్పటి నుంచీ ఆమె తీహార్ జైలులోనే ఉంటున్నారు.

పలుమార్లు ఆమె పెట్టుకున్న బెయిలు దరఖాస్తులను కోర్టు తిరస్కరించింది. నేటితో ఆమె జ్యుడీషియల్ రిమాండ్ ముగియనుండడంతో అధికారులు ఆమెను వర్చువల్‌గా కోర్టులో హాజరు పరిచారు. కేసు విచారణ కీలక దశలో ఉందనీ, కాబట్టి కవిత రిమాండ్‌ను పొడిగించాలని ఈడీ న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. ఈడీ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

- జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమీక్షా సమావేశం...
- లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలని సూచన..
- చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించు కోవడానికి బ్యాంకర్లు అవగాహన కల్పించాలి.."
- రెండవ రైతు రుణమాఫి పూర్తయినందున పంట రుణాల పునరుద్ధరణ వేగవంతం చేయాలి..




# లక్ష్యాలకు అనుగుణంగా..
# రుణాలు అందజేయాలి..

## అర్హులైన లబ్ధిదారులకు రుణ సౌకర్యం కల్పించాలన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 31:** లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్దిదారులకు రుణాలు సకాలంలో అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. కలెక్టరేట్‌లో జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో బుధవారం డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చేతి వృత్తుల వారికీ పిఎం విశ్వకర్మ పథకంతో ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించి పోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు.. ఈ స్కీంలో దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.. వాటిని జిల్లా స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు కార్డు అందజేయడం జరుగుతుందన్నారు.. గుర్తింపు కార్డు పొందిన వారికీ అవసరమైన ఉపకరణాలు పిఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా రూ. 50 వేలు.. రెండు, మూడు విడతల్లో లక్ష, రెండు లక్షలు అందజేస్తారని తెలిపారు..

## పంట రుణాల పునరుద్ధరణ వేగవంతం..

రెండవ దశ రైతు రుణమాఫీ పూర్తయినందున బ్యాంకర్లు పంటరుణాల పునరుద్ధరణ వేగవంతం చేయాలన్నారు. అదనపు కలెక్టరు వివిధ ప్రభుత్వ ప్రాయోజిత పథకాల పురోగతిని సమీక్షించారు.

ఈ సమావేశంలో ఆర్బిఐ ఎజిఎం శ్రీలక్ష్మి శ్రావ్యా, కెనరా బ్యాంకు డిజిఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్బిఐ అధికారి పల్లవి , నాబార్డ్ డిడిఎం పి.అఖిల్, కృష్ణకాంత్ రాయ్, జి ఎం డి ఐ సి రవీందర్, ఎస్సీ కార్పొరేషన్‌ఈడి బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, , ఆయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్బీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన బ్యాంకర్లు సదవకాశాన్ని ఉపయోగించుకోవాలి..

ఇలాంటి సందర్భంలోనే లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగు పరచుకోవాలన్నారు. పట్టణ ప్రాంతమైన మేడ్చల్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యాకై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది.. వారి బంగారు భవిష్యత్తుకు మైలు రాయి అవుతుందన్నారు.. రైతులకు పంట రుణాలు, టర్మ్‌లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ, పరిశ్రమలు, డిఆర్‌డిఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు..! అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలనీ కోరారు.. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని సూచించారు..

## నెలకోసారి లబ్ధిదారులతో సమావేశం తప్పనిసరి..

ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలనీ అన్నారు.. బ్యాంకులో దరఖాస్తులు పెండింగులో లేకుండా చూసుకోవాలని..! తిరస్కరణకు గురైన వాటిని పునః పరిశీలించి తగు రీతిలో బ్యాంకులు పంపాలని అధికారులకు సూచించారు..ప్రతి నెలకు, రెండు నెలలకు ఒకసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ లబ్ధిదారులతో మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా అదనపు కలెక్టర్ ఆదేశించారు.. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు.. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు.





# అసెంబ్లీలో రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం!

కేటీఆర్ సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్న సీఎం

బతుకమ్మ చీరలు సూరత్ నుంచి తెప్పించారన్న ముఖ్యమంత్రి

మొదటి సంవత్సరం మాత్రమే పాక్షికంగా తెప్పించామని కేటీఆర్ సమాధానం

రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడేననీ... పదేళ్లుగా మాత్రం చెడిందన్న కేటీఆర్




**హైదరాబాద్ పెన్ పవర్:**10 నెలలు కూడా పూర్తి కాని తమ పాలనపై కేటీఆర్ వందల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై కేటీఆర్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మధ్య మాటల యుద్ధం సాగింది. తనకు ఇచ్చిన సమయాన్ని సభను తప్పుదోవ పట్టించేందుకు కేటీఆర్ వినియోగించుకోవడానికి చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో చొప్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మీ అనుభవాలు మీకున్నాయని... ప్రజల అనుభవాలు ప్రజలకు ఉన్నాయని... అందుకే ఆ ప్రజలే తమకు అధికారం కట్టబెట్టారన్నారు. ఎయిర్ పోర్టు వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగిస్తామని కేంద్రం చెబితే కేసీఆర్ ప్రభుత్వం తిరస్కరించిందని ఆరోపించారు.

**బతుకమ్మ చీరలపై రేవంత్ వర్సెస్ కేటీఆర్**

బతుకమ్మ చీరలను మీరు సిరిసిల్ల కార్మికులతో నేయించలేదని... వారికి పని ఇవ్వలేదని... సూరత్ నుంచి కొన్నారని నేను స్పష్టంగా ఆరోపిస్తున్నానని... దీనికి కేటీఆర్ సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సభలో అధికారి పేరు తీయకూడదని (అంతకుముందు కేటీఆర్ సభలో ఓ అధికారి పేరు తీయడాన్ని ఉద్దేశించి) పెద్దపెద్ద చదువులు చదువుకున్న వారికి తెలుసో లేదో తనకైతే తెలియదని... కాని ప్రభుత్వ పాఠశాలలో చదివిన తనకు తెలుసు అన్నారు. 610 జీవో ఉన్నా... ముల్కీ రూల్ ఉన్నా... తెలంగాణలోని ప్రతి ఉద్యోగానికి తనకు అర్హత ఉందని.. కానీ గుంటూరులో చదువుకున్న వారికి అర్హత ఉందో లేదో తెలియదని ఎద్దేవా చేశారు.

తాను గుంటూరు కాలేజీలోనే చదువుకున్నానని.. కానీ 610 జీవో ప్రభుత్వ ఉద్యోగాలకు వర్తిస్తుంది తప్ప ప్రైవేటు రంగానికి కాదని కేటీఆర్ అన్నారు. తాను ప్రైవేటు రంగంలో ఉద్యోగం చేశానని... 610 జీవో వర్తించదని గుర్తించాలని సమాధానం చెప్పారు. ఇక బతుకమ్మ చీరలు సూరత్ నుంచి తెప్పించారని ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ మొదటి సంవత్సరం మాత్రమే అక్కడి నుంచి కొంతమేర తెప్పించామన్నారు. సిరిసిల్లలో అప్పటికి అప్పుడు కోటి చీరలు చేయలేం కాబట్టి పాక్షికంగా అక్కడి నుంచి మొదటి సంవత్సరం మాత్రమే తెప్పించామన్నారు. ఇక తాను అధికారి పేరును తీసుకున్నానని... బిజినెస్ రూల్స్ చదివానని... అధికారిని ప్రత్యేక అటెండీగా పిలువవచ్చునన్నారు.

**రేవంత్ రెడ్డి నాకు మంచి మిత్రుడే: కేటీఆర్**

రేవంత్ రెడ్డి తనకు మంచి మిత్రుడేనని కేటీఆర్ అన్నారు. ఆయన పద్దెనిమిదేళ్లుగా తనకు తెలుసునన్నారు. గత పదేళ్ల నుంచి ఆయనకు, తమకు చెడిందన్నారు. పదేళ్ల క్రితం తాము అధికారంలోకి వచ్చినప్పుడు 1800 కోట్లు ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలను విడుదల చేశామన్నారు.

# ద్రవ్యవినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనల మధ్య బిల్లుకు ఆమోదం

## అనంతరం సభను రేపటికి వాయిదా వేసిన స్పీకర్

## బిల్లును ప్రవేశపెట్టిన భట్టివిక్రమార్క... చర్చను ప్రారంభించిన కేటీఆర్



**హైదరాబాద్ పెన్ పవర్:**ద్రవ్య వినిమయ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన, నిరసనల మధ్య ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం స్పీకర్ శాసనసభను రేపటికి వాయిదా వేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క బిల్లును ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కేటీఆర్ చర్చను ప్రారంభించారు.

**సభలో ఏం జరిగిందో ప్రజలు చూశారు: సబిత ఇంద్రారెడ్డి**

సభలో ఏం జరిగిందో అందరూ చూశారని సబిత ఇంద్రారెడ్డి అన్నారు. సభ వాయిదా పడిన అనంతరం ఆమె మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ... మీ వెనుక అక్కలు మమ్మల్ని ముంచారు... మిమ్మల్ని కూడా ముంచుతారని కేటీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి అనడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి అలా ఎందుకు మాట్లాడారో అర్థం కావడం లేదన్నారు. కేటీఆర్ ప్రతి అంశాన్ని కూలంకషంగా వివరించే ప్రయత్నం చేశారని, దానిని పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి ఇలా మాట్లాడి ఉంటారన్నారు.

రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి రాకముందే తాము ఆ పార్టీ కోసం కష్టపడ్డామన్నారు. తనతో పాటు సునీతా రెడ్డి ఆ పార్టీ కోసం పని చేశామన్నారు. రేవంత్ రెడ్డికి మహిళలు అంటే గౌరవం లేదని విమర్శించారు. ఆయన వ్యాఖ్యలతో తనకు, సునీతారెడ్డికి మాత్రమే అవమానం జరిగినట్లు కాదన్నారు. మహిళలందరికీ ఇది అవమానమే అన్నారు. సీఎం స్థాయిలో ఉండి ఇలా మాట్లాడటం సరికాదన్నారు.

తాను అసెంబ్లీకి వచ్చి 24 ఏళ్లవుతోందని... ఈ కాలంలో చంద్రబాబు, వైఎస్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్, రేవంత్ రెడ్డిలను చూశానన్నారు. కానీ తమను అనడం ద్వారా రేవంత్ రెడ్డి ఆ సీటుకు ఉన్న గౌరవాన్ని తగ్గించారన్నారు. అక్కలను నమ్ముకుంటే జూబ్లీ బస్టాండ్ అవుతుందనడం సరికాదన్నారు. అక్కలు అంటే అందరి క్షేమాన్ని కోరుకుంటారని వ్యాఖ్యానించారు. సభలో తమ సమాధానం వినకుండానే వారు పారిపోయారన్నారు.

దేశంలో చాలామంది పార్టీ మారుతుంటారని... అదేం పెద్ద తప్పేమీ కాదన్నారు. బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న రేవంత్ రెడ్డికి పార్టీ మారడం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తాను బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచానని... అలాంటి తనపై మాట్లాడే హక్కు ఎక్కడిదన్నారు. అసెంబ్లీలో కూడా ఆడబిడ్డలను అవమానించే సంస్కృతి రావడం దారుణమన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేటీఆర్ సవాల్

కాంగ్రెస్ వచ్చాక ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదని కేటీఆర్ విమర్శ

అశోక్ నగర్ చౌరస్తాకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందా? అని అడుగుదామని సవాల్

రైతుల కోసమే రైతుబంధు తెచ్చామన్న కేటీఆర్



హైదరాబాద్ పెన్ పవర్: రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇచ్చిందని యువత చెప్పినా తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై కేటీఆర్ చర్చను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదన్నారు. తమ హయాంలో పరీక్షలు జరిగి, ఫలితాలు వస్తే రేవంత్ రెడ్డి నియామక పత్రాలు మాత్రమే ఇచ్చి ముప్పై వేల ఉద్యోగాలు ఇచ్చానని చెప్పడం విడ్డూరమన్నారు. 'అశోక్ నగర్ చౌరస్తాకు సెక్యూరిటీ లేకుండా వెళ్దాం... అక్కడి యువకులను అడుగుదాం... రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఒక్క ఉద్యోగం ఇచ్చారని చెబితే నేను రాజీనామా చేసి వెళ్తా. అక్కడకు సీఎం రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినా సరే'నని కేటీఆర్ సవాల్ చేశారు. మందికి పుట్టిన బిడ్డలను తమ బిడ్డలుగా చెప్పుకోవద్దని సూచించారు. విద్యార్థులు పోస్టులు పెంచమంటే పోలీస్ జులుం, పరీక్షలు వాయిదా వేయమంటే అరెస్టులు... ఇదేమిటని నిలదీశారు. వాయిదా వేయమని విద్యార్థులు అడిగితే... వారిని సన్నాసులు అని సీఎం అనడం సరికాదన్నారు. ఎవరైతే అధికారం ఇచ్చారో... ఆ నిరుద్యోగులను పట్టుకొని కోచింగ్ సెంటర్ల కోసం వాయిదా కోరుతున్నారని ఆరోపించడమేమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో వ్యవసాయమంటే సంక్షోభం... కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు.. కాంగ్రెస్ రాగానే సాగునీరు కట్ అయి పంటలు ఎండిపోయాయి... రైతుబంధు కూడా కట్ అయిందని విమర్శించారు.

### అందుకే రైతుబంధు తెచ్చాం

రైతుల బతుకులు బాగుపడాలంటే పరిశ్రమలకు రాయితీ ఇచ్చినట్లు రైతులకూ ఇవ్వాలన్నారు. అందుకే తాము రైతుబంధును తీసుకువచ్చామన్నారు. కాంగ్రెస్ హయాంలో వ్యవసాయం సంక్షోభంలో మునిగి... రైతు వెన్ను విరిగి... పల్లె కన్నీరు పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. ఉమ్మడి ఏపీలో పదుల ఎకరాలు ఉన్న రైతులు కూడా నీరు లేక పంటలు పండించే పరిస్థితి లేక... బతుకుదెరువు కోసం పట్నానికి వచ్చిన సందర్భాలు ఉన్నాయన్నారు. అందుకే తాము రైతుబంధు తెచ్చామన్నారు.

### పదేళ్లు అధికారంలో ఉండి మీరు ఉద్యోగాలు ఎందుకివ్వలేదు: సీతక్క

ఇంటింటికి ఉద్యోగం పేరుతో బీఆర్ఎస్ ప్రజలను పదేళ్లపాటు మోసం చేసిందని మంత్రి సీతక్క విమర్శించారు. పదేళ్లపాటు ఓయూకు వెళ్లలేకపోయారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి మీరు ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. ఆశావర్కర్లు, అంగన్వాడీల పెన్షన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని ఆరోపించారు.

చిరు ఉద్యోగుల తల్లిదండ్రుల పెన్షన్ తీసేసింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ వేధింపులు తట్టుకోలేకనే ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించారని పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వేతనాలు ఇవ్వలేదని విమర్శించారు.

### సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత లేదు: శ్రీధర్ బాబు

దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుంగలో తొక్కిన బీఆర్ఎస్‌కు సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

### గుజరాత్ వద్దన్న ఫసల్ బీమా మనకెందుకు?: కేటీఆర్

ప్రధాని ఫసల్ బీమా యోజనలో చేరుతున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, కానీ ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్ వద్దని చెబుతున్న ఇందులోకి మనం వెళ్లడం ఏమిటన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అని చెబుతూ... రెండుసార్లు ప్రకటన ఇచ్చారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ లక్ష రూపాయల రుణమాఫీ చేస్తేనే 16 వేల కోట్లు అయిందని, మరి మీరు లక్షన్నర రుణమాఫీ చేస్తే రూ.12 వేల కోట్లే ఎలా అవుతుంది? అని ప్రశ్నించారు. ఎన్ని కోతలు జరుగుతున్నాయో దీనిని బట్టి తెలుసుకోవచ్చున్నారు.

## అనురాగ్ క్షమాపణ చెప్పాలి: పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





హైదరాబాద్ పెన్ పవర్: అనురాగ్ ఠాకూర్ క్షమాపణ చెప్పాలని లోక్?సభలో ఆందోళన చేసినట్టు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చెప్పారు. ఇవాళ పార్లమెంటు ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. ' కుల గణన చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అలా అయితేనే రిజర్వేషన్లు పెరిగే అవకాశం ఉంది. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది. రాహుల్ గాంధీపై ప్రధాని మోదీ, అనురాగ్ ఠాకూర్ వ్యక్తిగత విమర్శలు చేశారు. మేం ఖండిస్తున్నం. నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమాధానంలో కూడా తప్పులు ఉన్నాయి. కేవలం 8 లక్షల ఉద్యోగాలే ఇచ్చామని నెల కింద చెప్పారు. ఇప్పుడు మాట మార్చారు. నిరుద్యోగ సమస్యపై పోరాడుతాం' అని అన్నారు.

## బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి: హరీశ్ రావు

మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించిన హరీశ్ రావు

బీఆర్ఎస్ హయాంలో అసెంబ్లీ సమావేశాలను హుందాగా నిర్వహించామని వ్యాఖ్య

కాంగ్రెస్ దురహంకారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్న మాజీ మంత్రి



హైదరాబాద్ పెన్ పవర్:అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని, వారిపై చేసిన వ్యాఖ్యలకు గాను ఆయన క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. ఇది యావత్ మహిళా లోకానికి జరిగిన అవమానమన్నారు.'నిండు అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సభానాయకులు, రేవంత్ రెడ్డి గారు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది యావత్ మహిళా లోకానికి జరిగిన అవమానం. ముఖ్యమంత్రి గారు వెంటనే బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా నిర్వహించాం. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాం. సభా సంప్రదాయాలను తుంగలో తొక్కుతూ, ప్రతిపక్షాల గొంతును నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి గర్హనీయం.' అని పేర్కొన్నారు.దఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే తప్పా? రైతన్నల ఆత్మహత్యలు, నేతన్నల మరణాలు, ఆటో కార్మికుల బలవన్మరణాలపై ప్రభుత్వాన్ని నిలదీయడమే మేము చేసిన తప్పా? విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా గొంతెత్తడమే మేము చేస్తున్న తప్పా? అని ఆయన ప్రశ్నించారు. మందబలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న ఈ దురహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారని... కాంగ్రెస్ చేస్తున్న ఒక్కో తప్పును లెక్కబెడుతున్నారని హరీశ్ రావు అన్నారు.

## బస్సులో అత్యాచారం ఘటన... ఇద్దరు నిందితుల అరెస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:**సంగారెడ్డి నుంచి ప్రకాశం జిల్లాకు వెళ్తున్న బస్సులో ప్రైవేట్ ట్రావెల్స్ స్లీపర్ బస్సులో జరిగిన అత్యాచార ఘటన కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఈమేరకు డీసీపీ బాలస్వామి మీడియాతో మాట్లాడుతూ... తనపై అత్యాచారం జరిగిందని బాధితురాలు అర్ధరాత్రి ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. హరికృష్ణ ట్రావెల్స్‌కు సంబంధించి నెల్లూరుకు చెందిన ఈర్ల కృష్ణబాబు, ప్రకాశం జిల్లాకు చెందిన సిద్ధయ్య అనే ఇద్దరు డ్రైవర్లను అరెస్ట్ చేశామన్నారు.సంగారెడ్డి నుంచి వస్తుండగా చేగుంటలో భోజనం చేశారని, అక్కడి నుంచి సిద్ధయ్య బస్సును డ్రైవ్ చేసినట్లు చెప్పారు. కృష్ణబాబు బాధితురాలిని రేప్ చేస్తే... సిద్ధయ్య సహకరించాడన్నారు. బాధితురాలితో మాటలు కలిపి అఘాయిత్యానికి పాల్పడినట్లు చెప్పారు.బాధితురాలు తన కూతురుతో ప్రయాణిస్తోందని, ఒకే బెర్త్ బుక్ చేసుకుందన్నారు. అయితే వెనక్కి వెళ్లాలని నిందితుడు... కూతురుకు చెప్పాడన్నారు. నిన్ననే యాచారం స్టేషన్ పరిధిలో నిందితులను అరెస్ట్ చేశామన్నారు. బాధితురాలి భర్త ఏడేళ్ల క్రితం మరణించినట్లు చెప్పారు. నిందితులను ఈ రోజు రిమాండ్ చేస్తున్నామన్నారు.

## రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికి ఫొటోకు ఫోజులు..!




**హైదరాబాద్ పెన్ పవర్:** పంజాగుట్ట సర్కిల్– , హైదరాబాద్ ఉప వాణిజ్య పన్నుల విభాగపు అధికారి శ్రీధర్ రెడ్డి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. రెండు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించిన ఆడిట్ పూర్తి చేయడానికి, తనకు ఇంతకు ముందు అందిన నోటీసును మూసివేయడానికి ఆ సంస్థ యజమాని నుంచి లంచం తీసుకుంటూ శ్రీధర్ రెడ్డి దొరికిపోయాడు. ఈ రైడ్స్?కు సంబంధించిన వివరాలను రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డిఎస్పీ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం.. ఉప్పల్?కు చెందిన శ్రీకాంత్ సాఫ్ట్?వేర్ కంపెనీ ఉంది. ఆయన కంపెనీకి చెందిన ఆస్తులను మూడేళ్లకు గాను లెక్కింపు చేయించేందుకు పంజాగుట్ట సర్కిల్?కు చెందిన స్టేట్ టాక్స్ ఆఫీసర్ శ్రీధర్?కు దరఖాస్తు చేసుకున్నాడు.అయితే అతను సబ్మిట్ చేసిన ఫార్మాట్ కరెక్ట్?గా లేదంటూ శ్రీకాంత్?కు శ్రీధర్ షోకాజ్ నోటీసులు పంపించాడు. ఆ నోటీసుకు గానూ అన్ని డాక్యుమెంట్స్ సరిగ్గానే అందజేశామని శ్రీకాంత్ అధికారికి బదులిచ్చాడు. అయినప్పటికీ లెక్కింపు చేయాలంటే తనకు మూడు లక్షలు లంచం ఇవ్వాలని స్టేట్ ట్యాక్స్ ఆఫీసర్ శ్రీధర్ డిమాండ్ చేశాడు. అంత డబ్బు ఇచ్చుకోలేనని శ్రీకాంత్ తెలుపగా , రూ.2 లక్షలు ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని శ్రీకాంత్ ఏసీబీకి సమాచారం ఇచ్చాడు. ఏసీబీ వలలో శ్రీధర్ చిక్కాడు. అబిడ్స్?లోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా శ్రీధర్?ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రపంచమంతా అతడిని ముత్తయ్య మురళీధరన్ అనే అనుకుంది.. వైరల్ అవుతున్న ఈ డ్యాన్స్ వీడియోపై అసలు నిజం ఇదీ!

**హైదరాబాద్ పెన్ పవర్:**మణికట్టు మాయాజాలంతో దిగ్గజ బ్యాటర్లను సైతం వణికించిన బౌలర్‌గానే ముత్తయ్య మురళీధరన్ మనకు తెలుసు. ఎన్నో రికార్డులను తన పేరున రాసుకున్న మురళీధరన్ ప్రస్తుతం ఐపీఎల్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)కు బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇప్పుడీ క్రికెటర్ గురించి ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందనేగా మీ డౌట్. దానికీ ఓ కారణం ఉంది. సోషల్ మీడియాలో ఓ వీడియో ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయింది. అందులో మురళీధరన్ బాలీవుడ్ హిట్ సాంగ్ 'తౌబా తౌబా..' పాటకు డ్యాన్స్ ఇరగదీశాడు. ఇంకేముంది.. ఈ స్పిన్ మాంత్రికుడిలో ఈ కళ కూడా ఉందా? అని అభిమానులే కాదు..



క్రికెటర్లు కూడా ఆశ్చర్యపోయారు.

ఈ వీడియో ఇంతగా వైరల్ అయిన తర్వాత తెలిసిందేంటంటే.. అతడు మురళీధరన్ కాదని. అచ్చం మురళీధరన్ కటౌట్‌లానే ఉన్న ఆయన మరెవరో కాదు.. బాలీవుడ్ కొరియోగ్రాఫర్ కిరణ్ జోపాల్. ఈ డాన్స్ వీడియోను అతడే స్వయంగా అప్‌లోడ్ చేశాడు. ఇది చూసిన మురళీధరన్ అభిమానులు అతడే అనుకుని వైరల్ చేశారు.

ఆ వీడియోను చూసిన అందరూ మనోడు మురళీధరనే అనుకున్నారు. యాజ్ ఇట్ ఈజ్‌గా మురళీలానే ఉండడంతో అందరూ అతడు మురళీనే అని భ్రమపడ్డారు. కానీ, అసలు విషయం తెలిశాక అందరూ నోరెళ్లబెట్టారు. 'అవునా.. అతడు మురళీ కాదా!' అని కామెంట్లతో ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ వీడియో చూశాక మీరు కూడా అతడు మురళీనే అని అనుకుంటారు. కావాలంటే చూడండి!

## ఈ తమ్ముడిని అలా మోసం చేసింది కాబట్టే... జాగ్రత్త అంటూ కేటీఆర్‌ని హెచ్చరించా: సబితపై రేవంత్ రెడ్డి ఫైర్

### తనను కాంగ్రెస్‌లోకి సబితక్క ఆహ్వానించిన మాట వాస్తవమేనన్న సీఎం

### మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేస్తే అండగా ఉంటానని చెప్పి.. బీఆర్ఎస్‌లో చేరారని ఆగ్రహం

### ఈ తమ్ముడికి అండగా ఉంటానని సబితక్క మోసం చేశారన్న సీఎం

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తమను నమ్మవద్దని కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి చెప్పడంపై సబిత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందిస్తూ... తనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లుగా చెప్పారని, అది వాస్తవమేనని.. కానీ మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేస్తే అండగా నిలబడతానని తనకు హామీ ఇచ్చి మోసం చేశారని ఆరోపించారు. అందుకే కేటీఆర్‌ను హెచ్చరించానని అభిప్రాయపడ్డారు.





'ప్రజా జీవితంలో ఉన్నప్పుడు వ్యక్తిగత సంభాషణ ఉంటుంది. ప్రజా జీవితంలో చర్చ ఉంటుంది. కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని నేను చెప్పాను... పెద్ద లీడర్‌వు అవుతావు... పార్టీకి, నీకు భవిష్యత్తు ఉంటుందని నాతో చెప్పానని సబితక్క అంటున్నారు. అది వాస్తవం. అయితే ఇది మా ఇద్దరి మధ్య జరిగిన వ్యక్తిగత సంభాషణ. వ్యక్తిగతంగా జరిగిన చర్చను సబితక్క సభలో పెట్టింది. కాబట్టి దీనికి కొనసాగింపుగా జరిగిన చర్చను కూడా నేను సభలోనే పెట్టాలి. వారి మాటను విశ్వసించి.. సొంత అక్కగా భావించి... కుటుంబ సంబంధాల నేపథ్యంలో... ఇతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో నేను టీడీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరాన'ని చెప్పారు.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో తాను కొడంగల్ నుంచి ఓడిపోయిన తర్వాత 2019 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తనను పార్లమెంట్‌కు పోటీ చేయమని చెప్పారని పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానం నుంచి పోటీ చేయమని చెప్పి... అండగా ఉంటానని సబితక్క తనకు మాట ఇచ్చారని, కానీ పార్టీ తనకు టిక్కెట్ ఇచ్చాక ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరారని ఆరోపించారు.'తమ్ముడిగా తనను పిలిచి... మల్కాజ్‌గిరిలో అండగా ఉంటానని ప్రోత్సహించి.. పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించాక కేసీఆర్ మాయమాటలకు... అధికారం కోసం కాంగ్రెస్‌ను వదిలి బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి దక్కించుకొని తమ్ముడిని మోసం చేసింది కాబట్టే ఈరోజు ఆమెను నమ్మవద్దని కేటీఆర్‌కు చెప్పాను. ఇది నిజమా? కాదా? అని సబితక్కను అడగండి' అని సీఎం ఆవేశంగా అన్నారు. ఆరోజు తనను ప్రోత్సహించి మోసం చేశారని, ఇప్పుడు తమకు నీతులు చెబుతారా? అని మండిపడ్డారు. అయినా తాను కేటీఆర్‌కు చెప్పిన సమయంలో ఎవరి పేరూ తీసుకోలేదన్నారు. అయినా సబితక్క స్పందించడం విడ్డూరమన్నారు.

కొత్త గవర్నర్ గారు వస్తున్నారని... ఆయనను ఆహ్వానించడానికి వెళు_తున్నానని... ఇంకా ఏమైనా ఉంటే ఆ తర్వాత వచ్చి సమాధానం చెబుతానని ముఖ్యమంత్రి అన్నారు. తాను తిరిగి వచ్చాక అందరికి కలిపి సమాధానం చెబుతానన్నారు.

# వర్షాకాలంలో ఇన్?ఫెక్షన్స్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవే.

**హైదరాబాద్ పెన్ పవర్:**వర్షాకాలం మొదలైందంటే చాలు.. చాలా మందిని కొన్ని ఫంగల్ ఇన్?ఫెక్షన్స్ ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి ఒకసారి అటాక్ అయ్యాయంటే ఓ పట్టాన వదిలిపోవు. ఎక్కువగా తడవడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చర్మం ఊడిపోవడం లాంటి సమస్యలు ఎదురవుతాయి. అలా కాకుండా...మృదువైన పాదాలను సొంతం చేసుకోవాలంటే ఈ కాలానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పాదాల ఆరోగ్యాన్ని. అందాన్ని కాపాడుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

తడిచిన పాదాలకువర్షాకాలంలో కాలిని మొత్తం కప్పి ఉంచే బూట్లూ, చెప్పులకు దూరంగా ఉండాలి. వీటిని వేసుకోవడం వల్ల వర్షంలో తడిచినప్పుడు తేమ బాగా ఎక్కువై ఫంగల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ముందు భాగం కొంచెం వెడల్పుగా ఉండే చెప్పులు, బూట్లకు. ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే తడిగా ఉండే బూట్లకు దూరంగా ఉండాలి..

వర్షంలో తడిస్తే పాదాలను గోరువెచ్చని నీళ్ల.. తక్కువ గాఢత ఉన్న షాంపూతో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత తేమ లేకుండా మెత్తటి క్లాత్? తో తుడిచి యాంటీ ఫంగల్ పౌడర్? ను రాసుకోవాలి. అలాగే కాలివేలి గోళ్లని క్రమం తప్పకుండా కత్తిరించాలి. లేదంటే వాటిల్లో మురికి, బ్యాక్టీరియా చేరతాయి.

వానాకాలంలో చెప్పులు లేకుండా అస్సలు నడవకూడదు. చెప్పులు లేకుండా తడి నేలమీద



నడవడం వల్ల రకరకాల ఇన్ఫెక్షన్లు అలర్జీలు వచ్చే ప్రమాదముంది. వర్షంలో తడిసినప్పుడు ఫ్యూమిక్ రాయితో పాదాలను శుభ్రం చేసుకోవాలి. రాత్రి పడుకోబోయే ముందు పాదాలకు మాయిశ్చరైజర్ లేదాకొబ్బరి నూనె రాసుకోవాలి.

వర్షాకాలంలో లెదర్ చెప్పులకు దూరంగాఉండాలి. ఇవి వర్షం పడితే త్వరగా నానిపోతాయి. అరడానికి చాలా టైం. పడుతుంది. దాంతో ఫంగస్, బ్యాక్టీరియా లాంటివి త్వరగా వృద్ధి చెందుతాయి. అందువల్ల వాటికి బదులు రబ్బరు చెప్పులు, స్లీపర్స్, శాండిల్స్ ఎంచుకోవడం. మంచిది. ఇవి సులభంగా శుభ్రం చేసుకునే వీలుండటంతో పాటు త్వరగా ఆరిపోతాయి. అలాగే తడిచి, పచ్చిగా ఉన్న షూస్కి దూరంగా ఉండాలి.

పెడిక్యూర్ తరచూ చేయించుకోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ కాలంలో పెడిక్యూర్ దూరంగా ఉండాలి. తప్పనిసరి అయితే ఇంట్లోనే ప్రయత్నించడం మంచిది. ఇందుకోసం ఒక చిన్నటబ్?లో గోరు వెచ్చటి నీళ్లు పోసి దానిలో నిమ్మరసం, హ్యాండ్ వాష్ లిక్విడ్ వేసి బాగా కలపాలి. అందులో పాదాలు పెట్టి స్క్రబ్బర్? తో పాదాలను శు భ్రం చేసుకోవాలి. గోర్లని శుభ్రం చేసుకోవడానికి హైడ్రోజన్ పెరాక్సైడ్ ఉపయోగించొచ్చు. తరువాత. పాదాలను టబ్?లో నుంచి బయటకు తీసి తడి లేకుండా తుడిచి మాయిశ్చరైజర్ రాసుకుంటే ఇంట్లోనే పెడిక్యూర్ అయిపోతుంది..

కొన్ని ఫంగల్ ఇన్ఫెక్షన్లు నివారించడంలో కొబ్బరి నూనె చాలా బాగా సహాయపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇన్ఫెక్షన్స్ ప్రారంభ దశలో ఉన్నప్పుడు కొబ్బరి నూనె(%జశీషశీఅబ్ శాఱశ్రీ%) ఎఫెక్టివ్?గా పనిచేస్తుందని చెబుతున్నారు. దీనిలో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఫంగల్ ఇన్ఫెక్షన్‌ను తగ్గించడంలో ఉపయోగపడుతాయంటున్నారు. ఇందుకోసం పాదాలలో ఇన్ఫెక్షన్ ఉంటే ముందుగా నీటితో కడుక్కొని అవి ఆరాక.. అలర్జీ ఉన్న చోట కోకోనట్ ఆయిల్?తో మసాజ్ చేసుకోవాలి.

అలోవెరా జెల్ కూడా ఫంగల్ ఇన్ఫెక్షన్లు తగ్గించడంలో చాలా బాగా సహాయపడుతుందంటున్నారు నిపుణులు. ముఖ్యంగా అలోవెరాలో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఇన్ఫెక్షన్ల నివారణలో బాగా పనిచేస్తాయి. ఇందుకోసం..

కాస్త అలోవెరా జెల్? తీసుకొని ఇన్ఫెక్షన్ సోకిన చోట అప్లై చేయాలి. కాసేపు అలాగే ఉంచి ఆపై గోరు వెచ్చని వాటర్?తో శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా రోజుకు రెండు నుంచి మూడు సార్లు ఫాలో అయితే వర్షాకాలంలో వచ్చే సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి మంచి ఉపశమనం లభిస్తుందంటున్నారు నిపుణులు.

# అధ్యక్షుడికి ఆత్రంగా ముద్దు పెట్టిన మహిళా మంత్రి.. ఫొటోపై లొల్లి..లొల్లి



**హైదరాబాద్ పెన్ పవర్:**ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ముద్దు వివాదంలో చిక్కుకున్నారు. తన కేబినెట్?లోని క్రీడా శాఖ మంత్రి, 46 ఏళ్ల వయసున్న మహిళ అయిన ఎమిలీ కాస్టెరా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్?కు గాఢంగా ముద్దు పెట్టారు. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల్లో ఫ్రాన్స్ అధ్యక్షుడైన మాక్రాన్?ను అందరి ముందు ఇలా దగ్గరకు లాక్కుని మరీ క్రీడా శాఖ మంత్రి ముద్దు పెట్టుకోవడంపై పెను దుమారం రేగింది. ఈ ఇద్దరూ ముద్దు పెట్టుకున్న ఫొటో తీవ్ర వివాదానికి దారి తీసింది. ప్రెసిడెంట్ చెంపపై ఒక అనుభూతికి లోనై క్రీడా శాఖ మంత్రి గాఢంగా ముద్దు పెట్టడంతో ఈ ఇద్దరి సాన్నిహిత్యంపై రకరకాల ప్రచారాలు తెరపైకొచ్చాయి. ఎంతో ఆత్రుతతో ఆమె ముద్దు పెట్టిన ఈ దృశ్యం చాలా అసభ్యకరంగా, అభ్యంతరకరంగా ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు తిట్టిపోశారు. ఒక అధ్యక్షుడు, ఒక మంత్రి ఇలా బహిరంగంగా ఇంత గాఢంగా ముద్దు పెట్టుకోవడం అసహ్యంగా ఉందని నెటిజన్లు కామెంట్ చేశారు. ఈ ముద్దు మాక్రాన్ భార్య బ్రిగిట్టేకు కచ్చితంగా నచ్చదని నెటిజన్లు వెటకారం చేశారు.ఫ్రెంచ్ మ్యాగజైన్ మాడమ్ ఫిగారొ (%మీఃఝఎవ ఖీఱస్త్రaతీశీ%) తొలుత ఈ ముద్దు ఫొటోను ప్రచురించిది. ఈ ముద్దు చాలా వింతగా, విడ్డూరంగా ఉందని.. మంత్రి ఎమిలీ కాస్టెరా పారా ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలో అందరి దృష్టిని ఆకర్షించాలని భావించి ఉండొచ్చని ఆ మ్యాగజైన్ రాసుకొచ్చింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వయసు కూడా 46 సంవత్సరాలే కావడం గమనార్హం. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్?ను మంత్రి ఎమిలీ కాస్టెరా ముద్దు పెట్టుకున్నప్పుడు ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ కూడా పక్కనే ఉన్నారు. ఈ ఇద్దరి ముద్దును, చనువును చూడలేక కావాలనే ఇంకెటో చూస్తున్నట్లు ఆ ఫొటోలో కనిపించింది. ఇదిలా ఉండగా.. ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ వయసు 46 సంవత్సరాలు కాగా, ఆయన భార్య బ్రిగిట్టే వయసు 71 సంవత్సరాలు.

# ఈసారి అమర్‌నాథ్ యాత్రకు రికార్డు స్థాయిలో భక్తులు

**ఈసారి అమరనాథుడిని దర్శించుకున్న 4.71 లక్షల మంది**

**48 కిలోమీటర్ల పాటు సాగే యాత్రకు 5 రోజుల సమయం**

**52 రోజుల అనంతరం ఆగస్టు 19తో ముగియనున్న యాత్ర**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగ్రవాదుల భయం, ప్రకృతి ప్రకోపం వంటి అనేక సవాళ్ల నడుమ సాగే అమర్‌నాథ్ యాత్రకు ఈ ఏడాది భక్తులు పోటెత్తారు. ఈసారి 32 రోజుల్లో ఏకంగా 4.71 లక్షల మంది భక్తులు హిమలింగాన్ని దర్శించుకున్నారు. గతేడాది 4.45 లక్షల మంది భక్తులు మాత్రమే యాత్ర చేపట్టగా ఈసారి అంతకుమించి యాత్రలో పాల్గొని రికార్డు సృష్టించారు.

1,654 మంది యాత్రికులతో కూడిన మరో బృందం ఈ రోజు అమర్‌నాథ్‌కు బయలుదేరింది. నిన్న 5 వేల మంది భక్తులు యాత్రలో పాల్గొనగా, ఈ తెల్లవారుజామున 3.20 గంటలకు జమ్ము నుంచి రెండు ఎస్కార్ట్ కాన్వాయ్‌లతో 1,654 మందితో కూడిన మరో బృందం యాత్రకు బయలుదేరింది. 48 కిలోమీటర్ల పొడవైన ఈ యాత్రలో అమరనాథుడి చెంతకు చేరుకునేందుకు 4-5 రోజులు పడుతుంది. 14 కిలోమీటర్ల పొడవైన బాల్టల్ గుహ ద్వారా అమరనాథుడిని దర్శించుకుని తిరిగి బేస్‌క్యాంపునకు చేరుకునేందుకు ఒక రోజు సమయం పడుతుంది. అమర్‌నాథ్ యాత్రకు హెలికాప్టర్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. మొత్తం 52 రోజులపాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర ఆగస్ట్ 19న శ్రావణపూర్ణిమ (రాఖీ పౌర్ణమి) రోజున ముగుస్తుంది.

# ఆర్థిక పరిస్థితి తెలుసు.. రుణమాఫీకి మీరెన్ని తంటాలు పడుతున్నారో కూడా తెలుసు: కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు తమకు తెలుసునని... రుణమాఫీ చేయడానికి మీరు (కాంగ్రెస్ ప్రభుత్వం) ఎన్ని తంటాలు పడుతున్నారో కూడా తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క బుధవారం ద్రవ్య వినిమయ బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై కేటీఆర్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిరిగల... లక్ష్మీగల తెలంగాణను దివాలా తీసిందని చెప్పడం ఈ ప్రభుత్వానికి సరికాదన్నారు.



**దివాలా తీశామని చెప్పుకుంటే ఎలా?**

మన కుటుంబాన్ని, మన వ్యాపారాన్ని మనమే తిట్టుకుంటే ఎలా? అని నిలదీశారు. మా వ్యాపారం దివాలా తీసిందని, మాకు అప్పులు ఉన్నాయని చెబితే పెట్టుబడిదారులు వస్తారా? అని ప్రశ్నించారు. నిధులు అవసరమైతే ఎఫ్ఆర్బీఎంను పెంచమని కేంద్రాన్ని అడగాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. నిన్నటి వరకు మేం కూడా అక్కడే (అధికారంలో) ఉన్నాం కాబట్టి అన్ని విషయాలు తెలుసునని... రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు తెలుసునని చెప్పారు. రుణమాఫీ చేయడానికి మీరు కూడా తంటాలు పడుతున్న విషయం తెలుసునన్నారు.

**మీరు నిద్రలేని రాత్రులు గడిపి... మాకూ నిద్రలేకుండా చేస్తున్నారు**

పెద్ద మొత్తంలో ఒకేసారి డబ్బులు తేవడం ఎంత కష్టమో తమకు తెలుసునని కేటీఆర్ అన్నారు. అర్ధరాత్రి మూడు గంటల వరకు సభను నడిపి మీరు నిద్రలేని రాత్రులు గడుపుతూ.. తమకూ నిద్రలేకుండా చేస్తున్నారని వ్యాఖ్యానించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా తాము ప్రభుత్వానికి సహకరిస్తామన్నారు. ప్రభుత్వ పెట్టుబడితో పేదలు బాగుపడాలన్నారు.

**కేసీఆర్ ఫోబియా**

కానీ వీళ్లతో (కాంగ్రెస్ ప్రభుత్వం) బాధేమిటంటే కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఆనవాళ్లు తుడిచేస్తామని చెబుతుంటారని... కానీ చెరిపివేయలేని, తుడిచివేయలేని... దాచివేయలేనివి కేసీఆర్ ఆనవాళ్లు అన్నారు. కేసీఆర్ ఆనవాళ్లను ఎలా చెరపగలుగుతారు? అని నిలదీశారు.

'కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్... కాకతీయ చెరువు మత్తడిలో కేసీఆర్... భగీరథ నల్లా నీళ్ళలో కేసీఆర్... పాలమూరు జలధారలో కేసీఆర్... సీతారామ ఎత్తిపోతలలో కేసీఆర్... గురుకుల బడిలో కేసీఆర్... యాదాద్రిగుడి యశస్సులో కేసీఆర్... విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్... మెడికల్ కాలేజీ వైద్య, విద్య విప్లవంలో కేసీఆర్... కలెక్టరేట్ల భవనాల కాంతుల్లో కేసీఆర్... కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్... మీరు కూర్చున్న సచివాలయపు సౌధపు రాజసంలో కేసీఆర్... టీ హబ్, టీ వర్క్స్ సృజనలో కేసీఆర్... వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్... అతిపెద్ద అంబేద్కర్ మెరుపుల్లో కేసీఆర్... అమరదీపం ఆశయాల్లో కేసీఆర్' అన్నారు.

మధ్యలో శాసన సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ... త్వరగా ముగించాలని కోరారు. కొత్త గవర్నర్ వస్తున్నారని, ఈరోజు ప్రమాణ స్వీకారానికి మనం హాజరు కావాల్సి ఉందని, కాబట్టి త్వరగా ముగించాలని కేటీఆర్‌ను కోరారు.

కేటీఆర్ స్పందిస్తూ... గవర్నర్ ప్రమాణ స్వీకారానికి అందరం వెళదామని, కానీ ద్రవ్య వినిమయ బిల్లు ముఖ్యమైనది కాబట్టి సభను వాయిదా వేసి, గవర్నర్ ప్రమాణ స్వీకారం తర్వాత తిరిగి ప్రారంభించి అర్ధరాత్రి వరకు నడుపుకుందామన్నారు. అయితే పది నిమిషాల్లో ముగించాలని మంత్రి మరోసారి సూచించారు.

**ఎన్నికలకు ముందు రజినీకాంత్... ఎన్నికల తర్వాత గజినీకాంత్**


కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించిందని ఆరోపించారు. తులం బంగారం, స్కూటీ వంటి హామీల పరిస్థితి ఏమిటన్నారు. కోతలు, ఎగవేతలు, కత్తిరింపులతో మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనవసరపు ఆర్భాటాలు, దుబారా ఖర్చులు తగ్గించాలని సూచించారు. రుణమాఫీ ఒకే దఫా చేయనప్పటికీ ప్రకటనలు మాత్రం ఇప్పటికి రెండుసార్లు ఇచ్చారని ఆరోపించారు. ఇలాంటి దుబారా ఖర్చును చేయవద్దన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ బాండ్ పేపర్ పైన సంతకం పెట్టి మరిచిపోయారన్నారు. ఎన్నికలకు ముందు రజినీకాంత్... ఎన్నికల తర్వాత గజినీకాంత్ అంటే ఎలా? అని నిలదీశారు. ప్రభుత్వం డెవలప్‌మెంట్ ఏజెంట్‌గా ఉండాలి తప్ప రికవరీ ఏజెంట్‌లా ఉండవద్దని ఎద్దేవా చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతిపక్ష పార్టీగా తాము నిలదీస్తామన్నారు.

**ప్రజలకు 2 లక్షల తులాల బంగారం బాకీ ఉన్నారు**

కాంగ్రెస్ ప్రభుత్వంపై రికవరీ ఛార్జిషీట్ వేయాలన్నారు. ప్రజలకు వీరు 2 లక్షల తులాల బంగారం బాకీ ఉన్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ కల్యాణలక్ష్మి ఇస్తే... దానికి తోడు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఆ హామీని నెరవేర్చలేదన్నారు. ఇస్తామన్న తులం బంగారం ఎక్కడకు పోయిందో చెప్పాలన్నారు. ప్రభుత్వానికి బంగారం దొరకడం లేదా? లేక దేశంలో బంగారం నిల్వలు తగ్గాయా? ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. నెలకు రూ.2500 ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందని, మహిళలు వీటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారని, కానీ ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఎన్ని ఇచ్చారో చెప్పాలన్నారు. గోబెల్స్‌ను మించి అబద్ధాలు చెబుతున్నారని కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ హయాంలో నోటిఫికేషన్లు, పరీక్షలు జరిగితే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం నియామక పత్రాలు ఇచ్చి 30వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరమన్నారు.

# అత్యాచారం కేసులో దోషి దినేష్?కు ఉరిశిక్ష : తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా నార్సింగ్? పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్యాచారం, హత్యా కేసు విషయంలో తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2021లో రంగారెడ్డి కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ దోషి దినేష్? కుమార్? కు తెలంగాణ హైకోర్టు ఉరిశిక్ష ఖరారు చేసింది. తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. 2017 లో నార్సింగ్? పోలీస్? స్టేషన్? పరిధిలో జరిగిన నాలుగున్నరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారం, హత్య కేసు విషయంలో 2021 లో రంగారెడ్డి కోర్టు నిందితుడు దినేష్?కుమార్?ను దోషిగా పరిగణించిన కోర్టు ఉరిశిక్ష విధించింది. దినేష్? హైకోర్టుకు అప్పీల్? చేసుకోగా... ఈ కేసును విచారించిన తెలంగాణ హైకోర్టు రంగారెడ్డి కోర్టు విధించిన శిక్షను ఖరారు చేస్తూ.. దినేష్? కుమార్? కు ఉరిశిక్ష విధించడం సబబేనని ఈ రోజు ( 2024, జులై 31) న తీర్పు వెల్లడించింది.



**కేసు వివరాల్లోకి వెళ్తే...**

చాక్లెట్ ఆశ చూపి నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లి ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడి దారుణంగా హత్య చేసిన దినేష్ కుమార్ ధార్నే(25)కు ఉరిశిక్ష విధిస్తూ రంగారెడ్డి కోర్టు 2021లో సంచలన తీర్పునిచ్చింది. నార్సింగి పోలీస్ స్టేషన్? పరిధిలో 2017లో ఈ దారుణ సంఘటన చోటుచేసుకుంది. బాలికపై పాశవికంగా ప్రవర్తించిన నిందితుడికి కఠిన శిక్ష పడాలన్న లక్ష్యంతో పోలీస్ అధికారులు తక్కువ సమయంలో సాక్ష్యాధారాలు సేకరించి కోర్టులో అభియోగ పత్రాలను సమర్పించారు. అసాధారణ ఘటనగా పరిగణించిన కోర్టు వేగంగా విచారణ పూర్తిచేసి నేరస్థుడు దినేష్‌కు మరణ శిక్షసమంజసమని తీర్పు ఇచ్చింది.

అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర కార్మిక శిబిరంలో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పనిచేసేవారు. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ అక్కడే సెంట్రింగ్ పనిచేసేవాడు. ఒడిశా దంపతులతో చనువుగా ఉండేవాడు. 2017.. డిసెంబరు 12న ఇంటి ముందు ఒంటరిగా ఆడుకుంటున్న వారి కుమార్తె(5)కు చాక్లెట్ల ఆశ చూపి అపహరించుకుపోయాడు. కార్మిక శిబిరానికి సమీపంలోని నిర్జన ప్రదేశంలోని పూల పొదల వద్దకు తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. పాపకు మెలుకువ వస్తే జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబుతుందనే భయంతో బండరాయితో మోది హత్య చేశాడు. పాప కన్పించడం లేదని తల్లిదండ్రులు, ఇరుగు పొరుగు వారు పరిసర ప్రాంతాల్లో వెదుకుతుండగా నిందితుడు అమాయకత్వం నటిస్తూ వారిని అనుసరించాడు. చివరిసారిగా చిన్నారి.. దినేష్ వెంట కనిపించిందనే చిన్న ఆధారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొన్నారు. అతడి దుస్తులకు అంటుకున్న గునుగు పూలను గమనించి అతడే నేరం చేశాడని నిర్ధారణకు వచ్చారు. లోతుగా విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరిస్తూ జరిగిన ఉదంతాన్ని వెళ్లగక్కాడు. అతడిపై కిడ్నాప్?, అత్యాచారం, హత్యతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నేరస్థుడికి ఉరి శిక్ష విధించాలని అప్పటి పబ్లిక్? ప్రాసిక్యూటర్? రాజిరెడ్డి బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కోర్టు .. నిందితుడు దినేష్‌కు ఉరిశిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తుది తీర్పు ఇచ్చారు. దినేష్? కుమార్? హైకోర్టుకు అప్పీలు చేయగా.. కింది కోర్టు తీర్పును సమర్థిస్తూ దోషికి ఉరిశిక్ష విధిస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.